www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# పూర్వపు 11వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి 5 వ ఆరాధన గురుపూజ మహోత్సవం

**- 12వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వాముల వారు వారి ధర్మపత్ని ఉమాదేవి అమ్మ వారి దంపతుల ఆధ్వర్యంలో**





**బ్రహ్మంగారిమఠం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** జగద్గురు శ్రీ శ్రీ శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు పూర్వపు మఠాధిపతులు ఏడవ తరం 11వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి 5 వ ఆరాధన గురుపూజ మహోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం మఠాధిపతులు 8వ తరం 12వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వాముల వారు వారి ధర్మపత్ని ఉమాదేవి అమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఉదయం పూర్వపు మఠాధిపతుల సమాధి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, ద్వార పూజ కార్యక్రమాలు మఠం ఆస్థాన సిద్ధాంతిలు బ్రహ్మశ్రీ ఇడమకంటి జనార్ధన శివాచార్య ,మఠం అర్చక పురోహితులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వీరం బొట్లయ్య స్వామి మరియు శ్రీ దత్తాత్రేయ స్వామి, మరియు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి మరియు పూర్వపు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి భక్తులు మరియు శిష్యులు ఈ ఆరాధన గురుపూజ మహోత్సవాలలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మహా గురుకులంలో సమస్యలు ఫుల్ - వసతులు నిల్

**- బాత్రూం ల్లో మురికి కంపు తో దుర్వసన వెదజల్లుతున్న పట్టించుకోని సిబ్బంది**
**- త్రాగటానికి గుక్కెడు నీళ్లు లేక అల్లాడుతున్న విద్యార్థులు**
**- పురుగుల భోజనం తినలేక కన్నీళ్లు పెట్టుకుంటున్న విద్యార్థులు**
**- ప్రిన్సిపల్ వార్డెన్ కుమ్మక్కు విద్యార్థుల కడుపు కొడుతున్న వైనం**
**- 600 మంది విద్యార్థులకు మూడు నీటి కుళాయి లు మాత్రమే**
**- నిరుపయోగంగా ఉన్న బాత్రూంలు**
**- అధికారులను సైతం కమిషన్లతో మేనేజ్ చేస్తున్న వార్డెన్**
**- ఫుడ్ కమిషన్ పరిశీలించినప్పటికీ పరిష్కారం కానీ పరిస్థితులు**
**- జిల్లా కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలి అని అంటున్న విద్యార్థులు**
**- విద్యార్థుల నోరు కొడుతున్న ప్రిన్సిపాల్ వార్డన్లను విధుల నుండి తొలగించాలి**
**- సిపిఐ,సిపిఎం,ఎంఆర్పియస్ నాయకుల డిమాండ్**











**బ్రహ్మంగారిమఠం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లి గ్రామ సమీపంలో ఉన్న మహా గురుకులంలో విద్యార్థుల సమస్యలు పట్టించుకునే నాథుడే లేరని సిపిఐ మండల కార్యదర్శి పెద్దలపల్లె ప్రభాకర్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్రావు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు సగిలి సుభాష్ లు పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తోట్లపల్లి మహా గురుకులంను సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... విద్యా సంవత్సరం ప్రారంభంలో ఎంతో అట్టహాసంగా ప్రారంభం చేసిన మహా గురుకులం విద్యా సంవత్సరం పూర్తవుతున్న కూడా అక్కడ ఉంటున్న విద్యార్థులకు ఎలాంటి వసతులు కల్పించకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా జిల్లా డిసిఒ మరియు అక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులు సమస్యలను గాలిపదలారని వారు పేర్కొన్నారు. దాదాపు సంవత్సరం కావస్తున్న విద్యార్థుల మౌలిక వసతులైన త్రాగడానికి సరైన నీటి సదుపాయం లేకుండా అదే విధంగా స్నానం చేయడానికి నీరు మరియు మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మరుగుదొడ్లల్లోకి నీరు సరఫరా ఆగిపోయిన విద్యార్థుల బాగోగులు చూడాల్సిన ప్రిన్సిపల్ కనీసం విద్యార్థుల మౌలిక వసతులపై చర్యలు తీసుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎవరైనా విద్యార్థుల తల్లిదండ్రులు వారి సమస్యలు చెప్పడానికి వెళ్తే నన్ను ఇక్కడి నుంచి బదిలీ చేయండి అంటూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాడు. విద్యార్థులకు ఇవ్వాల్సిన మెనూలో అవకతవకలు చేస్తూ వార్డన్ మరియు ప్రిన్సిపల్ విద్యార్థుల కడుపు కొడుతున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు వారంలో రెండుసార్లు చికెన్ ఇవ్వాల్సి వస్తే ఒక్కో విద్యార్థికి 360 గ్రాములు వారంలో రెండు సార్లు ఇవ్వాలి కేవలం ఒక విద్యార్థికి 120 గ్రాములు చికెన్ ఇస్తూ మిగిలిన 40 గ్రాములు విద్యార్థుల సొమ్మును అప్పనంగా స్వాహా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు డైనింగ్ హాల్ చుట్టూ అపరిశుభ్రంగా ఉంది. విద్యార్థులు హాస్టల్ నుంచి స్కూలుకు పోయే దారిలో మధ్యలో చెక్ డ్యామ్ వాగు పెద్దగా ఉండడంతో విద్యార్థులు కిందపడి గాయాలపాయలవుతున్న కూడా ప్రిన్సిపాల్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అక్కడ విద్యార్థుల పరిస్థితిని పట్టించుకునే నాధుడే లేదని వారు ఆరోపించారు. ఉన్నఫలంగా పాత గురుకులంలో ఉన్న విద్యార్థులను మహా గురుకులంలోకి తరలించడంతో సరైన సిబ్బంది, వర్కర్లు కొరతతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ఉన్న పాత గురుకులాన్ని రాబోయే విద్యా సంవత్సరంలో యధావిధిగా కొనసాగించి మహా గురుకులంకి కొత్త అడ్మిషన్లు చేర్చుకొని స్కూలును అభివృద్ధి చేయాలని వారు పేర్కొన్నారు. పాత గురుకుల పాఠశాల సిబ్బంది క్వార్టర్స్ లో ఉంటూ అక్కడ ఉన్నటువంటి కరెంటు వైర్లు ట్యూబులు ఫ్యాన్లు లాంటివి అమ్ముకోవడం వారి ఇళ్లకు తీసుకువెళ్లడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. వీటిపైన తక్షణమే డిసిఓ గారు పరిశీలించి ఈ విధంగా పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. తోట్లపల్లి మహా గురుకులంలో నాకు ఇబ్బందిగా ఉంది అన్నటువంటి ప్రిన్సిపాల్ ను బదిలీ చేసి కొత్త ప్రిన్సిపల్ ను ఇక్కడ కేటాయించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల, రాజకీయ పార్టీలుగా ఉద్యమాలకు శ్రీకారం చెబుతామని వారు హెచ్చరించారు.

# మహా గురుకులం విద్యార్థుల సమస్యలపై ఆరా తీసిన మండల టిడిపి ఉపాధ్యక్షులు నరసింహా గౌడ్





**బ్రహ్మంగారిమఠం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని తోట్లపల్లి గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహా గురుకులం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను మీడియా నిన్న బటబయ్యలు చేసింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు మరియు మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం నరసింహ గౌడ్ నేడు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చెప్పినటువంటి ప్రతి సమస్యను ఆలకించారు. అనంతరం అక్కడే ఉన్న ప్రిన్సిపల్ ఉమామహేశ్వరుడు ను వివరణ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చెప్పిన ప్రతి సమస్యను మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. బ్రహ్మంగారి మఠం మండలాన్ని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ప్రయత్నిస్తుంటే అధికారులు ఇటువంటి తప్పిదాలతో మచ్చ తేస్తున్నారని ఆయన సిబ్బందిపై మండిపడ్డారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో విద్యార్థులకు ఎంతో రుచికరమైన పౌష్టికాహారం అందిస్తుంటే అధికారులు తప్పిదం వల్ల విద్యార్థులకు పూర్తిగా మెనూ పాటించడం లేదని ఆయన పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం

**- డిసిసిబి చైర్మన్ యం.సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేల్,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం అని డిసిసిబి చైర్మన్ యం.సూర్యనారాయణ రెడ్డి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా బద్వేల్ పట్టణం లోని నెల్లూరు రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల తో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త, సంఘ సంస్కర్త, అపర మేధావి అయిన భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేశానికి దిక్సూచిని అందించిన మహానుభావుడని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య వంటి విలువలను సమాజానికి పరిచయం చేసి మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్,అరవ శ్రీనివాసుల రెడ్డి,పాలకొండ రాజశేఖర్ రెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు జహంగీర్ భాష,ఓబుల రెడ్డి రమణ రెడ్డి,బిజీవేముల రమణారెడ్డి, బీజేముల చంద్ర శేఖర్ రెడ్డి,పఠాన్ మౌలాలి,గోపి రెడ్డి,మాచుపల్లి కృష్ణారెడ్డి,బోవిళ్ళ నరసింహారెడ్డి,సిమెంట్ సుబ్బారెడ్డి,పసుపులేటి ప్రసాద్,గురు ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి ,సాంబశివ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండ శ్రీనివాసులు,గంగిపోగు నరసింహులు,ఎద్దుల ప్రసాద్ ,అంబేద్కర్ విగ్రహా కమిటీ సభ్యులు చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**- సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ**





**పెద్దకడుబూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ లు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ 1891 డిసెంబర్ 6న ఒక భారతీయ న్యాయవాది రాజకీయవేత మరియు సామాజిక సంస్కర్త అతను సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు సామాజిక విద్య, రాజకీయ రంగాల్లో తగిన ప్రాధాన్యత లభించిందంటే అంబేద్కర్ వల్లే సాధ్యపడిందని కొనియాడారు. బడుగులకు రాజ్యాధికారం సాధించడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటి రిజర్వేషన్లు సాధించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందని అభిప్రాయపడ్డారు.1947లో భారత స్వాతంత్ర్యం తరువాత దేశ రాజ్యాంగ రూపకల్పన బాధ్యతను చేపట్టి సమానత్వం, స్వేచ్ఛ నాయం అనే విలువలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రూపొందించిన నాయకుడిని పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, సామాజిక సంస్కర్తగా కూడా గొప్ప పేరు సంపాదించారుని, విద్యా సమాన హక్కు దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది 1990లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పుష్కరాన్ని ప్రధానం చేసింది చెప్పుకొచ్చారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆయన విగ్రహాలు సమానత్వానికి ప్రతికూలంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, దర్మం, స్వాభిమానం కోసం ఆయన చేసిన సేవలు అమూల్యమని అన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని, ముఖ్యంగా యువత ఆయన చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజ అభివృద్ధికి పునాది వంటివని, ఆయన స్ఫూర్తితోనే సమాన సమాజ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరేష్, లక్ష్మన్న, ఆంజనేయ, నరసింహులు, హుసేని, హనుమంతు, వీరేష్, దస్తగిరి, బిత్తర బాబు, మారెప్ప, గూడుసాబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఒక అరుదైన మాణిక్యం : టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ






**శిరివెళ్ల,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత అపర మేధావి భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రి బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క స్ఫూర్తి చైతన్యం క్రమశిక్షణ యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్


**- అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు**
**- టీడీపి మండల అధ్యక్షుడు మల్లికార్జున, ఉపాధ్యక్షుడు విజయకుమార్, జిల్లా కార్యదర్శి యేసేపు, కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న**



**పెద్దకడుబూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:** భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జి.మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో మండల ఉపాధ్యక్షులు ఎన్. విజయకుమార్ జిల్లా కార్యదర్శి బి.యేసేపు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది స్థానిక ఎస్సీ కాలనీ నందు గల విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు సామాజిక విద్య, రాజకీయ రంగాల్లో తగిన ప్రాధాన్యత లభించిందంటే అంబేద్కర్ వల్లే సాధ్యపడిందని కొనియాడారు. బడుగులకు రాజ్యాధికారం సాధించడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటి రిజర్వేషన్లు సాధించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందని అభిప్రాయపడ్డారు. 335,338,340, 342ఎ ఈ ఆర్టికల్ ద్వారా ఎస్సీ బీసీలకు మైనార్టీలకు విద్య ఉద్యోగాలు సామాజిక సమానత్వం దిశగా రిజర్వేషన్లు రక్షణ కల్పించబడ్డాయని ఆయన తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోసిగిమార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గులతిక్కన్న కార్తికేయ, టిడిపి సీనియర్ నాయకులు దశరథ రాముడు, మద్రి ఇసాక్, మంచోది సుదర్శనం, యం.సిద్ధప్ప, మోజస్, సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీళ్ళు అందించి మా దాహార్తిని తీర్చండి మహాప్రభూ

**- పెద్దకడుబూరులోని కురువ వీధి, రామలింగమ్మ వీధి లో 12రోజుల నుండి త్రాగునీరు అందడం లేదని ఆవేదన**
**- సంభందిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని కాలానివాసుల ఆవేదన వ్యక్తం**
**- త్రాగునీటి సమస్యను పరిష్కరించండి సారూ అంటూ తహసీల్దార్ కు వినతి**



**పెద్దకడుబూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో త్రాగునీటి కష్టాలు ప్రజలకు తప్పడం లేదు. వివరాల్లోకి వెళ్తే గ్రామంలోని కురువ వీధి మరియు రామలింగమ్మ వీధులలో 12రోజుల నుండి త్రాగునీరు అందడం లేదని కాలనీ వాసులు వారి ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి త్రాగునీరు ప్రతి ఒక్కరికి ఎంతగానో అవసరమని అందరికి తెలిసిన విషయమే. అలాంటిది సుమారు 12రోజులుగా త్రాగునీరు అందక అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, నీళ్ళ కోసం సమీపంలోని వాటర్ ట్యాంకు, పొలాల్లో ఉన్న బోర్ల దగ్గరకు వెళ్లి దాహార్తిని తీర్చుకుంటున్నామని ఆ కాలనీ ప్రజలు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వలిబాషా తో గోడును వెళ్ళగగ్గారు. అనంతరం సకాలంలో త్రాగునీరు అందించమని సంభంధిత అధికారులను అడిగిన ఏమాత్రం ప్రయోజనం కనబడటం లేదన్నారు. త్రాగునీటి వాల్స్ పనిచేయడం లేదని, అధికారులు వాటిని రిపేరి చేయించడానికి డబ్బులు లేవని నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నారని తహసీల్దార్ తో చెప్పుకొచ్చారు. తహసీల్దార్ సరూ కనీసం మీరైనా సంబంధిత అధికారులతో మాట్లాడి మా దాహార్తిని తీర్చండి సారూ అంటూ ఆవేదన చెందుతూ, తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అలాగే ఇంట్లో కనీస అవసరాలకు వాడుకోవడానికి కాలనిలో ఉన్న బోర్లు కూడా పనిచేయడం లేదన్నారు. వాటిని కూడా రిపేర్ చేయించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ వీధి, రామలింగమ్మ కాలనీ వాసులు ఉన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ. జయంతి వేడుకల్లో గుడిసి ఆది కృష్ణమ్మ









**కర్నూల్,ఏప్రిల్14.అక్షర టైమ్స్:** కర్నూలు పట్టణం నందు జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతోత్సవాల్లో మంత్రి టీజీ భరత్ కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఎంపీ బత్తెం నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరల్ సోషల్ వెల్ఫేర్ డిడి రాధికా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం కృష్ణమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్ మాల కార్పొరేషన్ డైరెక్టర్ రవి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామంజి, దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప అధికారులు సంఘ నాయకులు, చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దకడుబూర్ మండలం నూతన తహశీల్దార్ గా వలిబాషా

**- నూతన తహశీల్దార్ కు స్వాగతం పలికిన కార్యాలయం సిబ్బంది.**

**- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహశీల్దార్ వెల్లడి**

**- తహశీల్దార్ కార్యాలయం ముందు చలివేంద్రం ప్రారంభం**







**పెద్దకడుబూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** పెద్దకడుబూర్ మండలం నూతన తహశీల్దార్ గా వలిబాషా సోమవారం భాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ తహసీల్దార్ గీత ప్రియదర్శిని, ఆర్ఐ జర్మియ , జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు , వివిధ గ్రామాల విఆర్ఓ లు, సర్వేయర్లు, మరియు కార్యాలయంలోని తదితర సిబ్బంది కలిసి నూతన తహశీల్దార్ వలిబాషా కు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహశీల్దార్ వెల్లడించారు. ప్రజలు ఎదురుకుంటున్న ప్రదాన సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పారదర్శకంగా, వేగవంతగా సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న రైతుల భూమి సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కార్యాలయం సిబ్బందిని అధేశించారు. అలాగే అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు ఆర్ రామలింగమ్మ అనే పేరుతో మాజీ విఆర్ఓ రామలింగా రెడ్డి ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రంను తహశీల్దార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆనంతరం నూతన తహశీల్దార్ వలిభాష ను కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ బొగ్గుల తిక్కన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. పారదర్శకంగా మండల ప్రజలకు సేవలు అందించాలని కోరారు.

## ప్రతి భారతీయునికి సమాన హక్కు కల్పించిన ఘనత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దే



**ఆళ్లగడ్డ,ఏప్రిల్14.అక్షర టైమ్స్:** ప్రపంచ దేశాలతో కీర్తించబడిన అత్యంత ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రతి భారతీయునికి సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. గంగన్న, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్ అన్నమ్మ, దళిత సంఘాల నాయకులు దశమి ప్రసాద్, కేపీ ఓబులేసు, జె ఎ సి కన్వీనర్ బీరువాల భాష తెలిపారు. మంగళవారం బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం ఆవరణంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ కిషోర్, పట్టణ ఎస్ ఐ చిన్నపిరయ్య పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం అక్కడి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బారిర్యాలీ నిర్వహించి, ఆయనకు ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా పలు దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రతి భారతీయుడి ఆత్మీయుడు అంటూ కొనియాడారు. అలాగే ఇప్పుడు దేశలో మతం, కులం పేరుతో జరుగుతున్న అరాచకాల పైన అందరం కలిసి పోరాడాలన్నారు. దేశ సంపద కొంత మంది చేతుల్లోనే ఉందనీ, ఇలాంటి దశలో వున్న మనం భారత రాజ్యాంగాన్నికాపాడుకోవడానికి అందరు కలిసి కట్టుగా మహోత్తర పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చింతల ఓబులమ్మ, పంబ సునీల్ కుమార్ , గుర్రం రాజేష్ , గౌస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు నేరేళ్ల కల్యాణ్, నెగల జాన్ , కుంధవరం మునయ్య, చంద్రశేఖర్,ఎద్దుల సుదీర్ పాల్, డాక్టర్ వెస్లీ, మరియదాసు, ఎస్.డి.పి.ఐ పార్టీ నాయకులు ముక్తార్ బాషా , ఫక్రుద్దీన్ లక్ష్మీపతి, డాలు రత్నమయ్య, రాజారావు, పెన్నాము సుధాకర్,నెగల యేసు, మన్యం ప్రసాద్, ఫోటో శేఖర్ శాస్త్రి,రాజు మాజీ సర్పంచ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బిజెపి శ్రేణులు






**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల తో నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథ**

**ఆదోని,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** ఆదోని పట్టణం శ్రీనివాస్ భవన్ సమీపాన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ, భారత దేశ రాజ్యాంగ రచయిత మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని. ఆదోనిలో పెద్ద ఎత్తున వేడుకలను జరుపుకుంటున్నాంని తెలియజేశారు. మహానుభావుడు ఆశాలను అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని సమాజంలో అమలు చేయాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది తెలిపారు.అసమానత్వం తొలగించడం అనుగారిన వర్గాల వైపు నుంచి నిలబడి వాళ్ళ అభివృద్ధికి పాటుపడదాం. దాంతోపాటుగా ప్రజలందరికీ మనరులు పొందే విధంగా సమ సమాజాన్ని నిర్మించాలని అంబేద్కర్ కలలను పునరుకింత వుదామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉపేంద్ర కుమార్, నాగరాజ్ గౌడ్, ఉషారాజ్ మాజీ కౌన్సిలర్ సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్















**- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం**

**- పెద్దకడుబూరు మండలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**

**- ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు**

**- అంబేద్కర్ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ పిలుపు**

**పెద్దకడుబూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** పెద్దకడుబూరు మండలంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. అలాగే మండలంలోని ప్రతి యొక్క ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ వలిబాషా అధ్యక్షతన కార్యాలయం సిబ్బందితో కలిసి అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. అలాగే స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, సచివాలయాలు మరియు తదితర కార్యాలయాల్లో మరియు స్థానిక ఎస్సి కాలనీలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా అంబేద్కర్ జయంతిని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షురాలు శ్రీమతి బి.శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఎంపీడీవో ప్రభావతి దేవి, డిప్యూటీ ఎంపీడీవో, ఏఎస్ఓ, ఏపీవో, ఏపిఎం మరియు ఇతర సిబ్బంది వేడుకలు జరుపుకున్నారు. అలాగే స్థానిక ఎస్సి కాలనిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర మరియు సొసైటీ ప్రభుత్వ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మరియు టౌన్ అధ్యక్షులు మల్లికార్జున, సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు, సాగినీటి సంఘం అధ్యక్షులు మురని సత్తన్న, కల్లుకుంట అల్లింగప్ప, మురని రామలింగ, భాష, రాజు, సుధాకర్, సందీప్, ఆదాము డీలర్లు ఆశన్న, ఇమ్మానియేలు, హనుమంతు మరియు తదితరులు పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం దేశ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయంగా నిలిచిందిని పేర్కొన్నారు. అంబేద్కర్ చిన్ననాటి నుంచి అనేక కష్టాలు ఎదుర్కొని, సామాజిక వివక్షను ఎదుర్కొంటూ చదువులో ప్రతిభ కనపరిచి ఉన్నత విద్యను అభ్యసించారుని తెలియజేశారు. 1947లో భారత స్వాతంత్ర్యం తరువాత దేశ రాజ్యాంగ రూపకల్పన బాధ్యతను చేపట్టి సమానత్వం, స్వేచ్ఛ నాయం అనే విలువలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రూపొందించిన నాయకుడిని పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, సామాజిక సంస్కర్తగా కూడా గొప్ప పేరు సంపాదించారుని, విద్యా సమాన హక్కు దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది 1990లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పుష్కరాన్ని ప్రధానం చేసింది చెప్పుకొచ్చారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆయన విగ్రహాలు సమానత్వానికి ప్రతికూలంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, దర్మం, స్వాభిమానం కోసం ఆయన చేసిన సేవలు అమూల్యమని అన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని, ముఖ్యంగా యువత ఆయన చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజ అభివృద్ధికి పునాది వంటివని, ఆయన స్ఫూర్తితోనే సమాన సమాజ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు.

## సామాజిక స్వాతంత్రం లేకుండా రాజకీయ స్వాతంత్ర్యం పనికి రాదు. డాక్టర్ బి అర్ అంబేద్కర్.

**ఘనంగా డాక్టర్ బి అర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించిన ప్రజా సంఘాల నాయకులు**



**కోయిలకుంట్ల,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులుగా విచ్చేసిన బనగానపల్లె నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రేడ్డి మల్లి ఖార్జున రెడ్డి, పారిశ్రామిక వేత్త శ్రీ సూర్య నారాయణ రెడ్డి, డాక్టర్ పేరా శ్రీధర్ రెడ్డి, అంబేద్కర్ జయంతి వేడుకలు లో ఫాల్గొని అంబేద్కర్ విగ్రహానికి గజమాలలు వేసి ఆయన కు నివాళులు అర్పించి, వారు మాట్లాడుతూ ప్రపంచం మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, మన భారత దేశం లో పుట్టడం మన గర్వకారణం అని, అంతేకాకుండా విద్య ను ప్రోత్సహించిన ఏకైక నాయకుడు గొప్ప నేత అంబేద్కర్ అని తమ సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు ఎం సుధాకర్ ,బందెల ఓబులేసు, వడ్డే సుబ్బారాయుడు,అప్పపోగు వెంకట సుబ్బయ్య, బిజిగల్లా లింగన్నలు మాట్లాడుతూ సమాజం లో నేటికీ అంటరానితనం నీడలా వెంటడుతోందని, వారు అన్నారు. ముఖ్యంగా విద్య వైద్య రంగాల్లో దళితులు వెనుకపడ్డారని, అందులోభాగంగానే వివక్ష కు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పేవి ఒకటి చేసేవి ఒకటి అని వారు అన్నారు. ముఖ్యంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దళితులు మతం మారితే రిజర్వేషన్ ఫలాలు కు అనర్హులు అని తీర్పు ఇవ్వడం చాలా బాధాకరం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాల వారు గుడి లోకి రానివ్వవలేదు,ఇంకో వైపు చర్చి లోకి వెళ్ళకూడదు అనే నియమాలు మా దళిత లకు ఎందుకు అని వారు ప్రశ్నించ్చారు.కాబట్టి సుప్రీం కోర్టు మరోసారి ఈ యొక్క తీర్పు ను వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. అంతేకాకుండా ఇప్పుడిప్పుడే దళితులు వెనుకబడిన వర్గాల వారు అన్ని రంగాల్లో ముందుండే సమయంలో ఇలాంటి తీర్పులు అప్రజాస్వామికం అని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి ఏ సందర్భం లోనైనా అందరు ఒకే తాటిపైన ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ కమిటీ సభ్యులు కోగిల విశ్వనాధం కొగిల రంగమ్మ, రాములమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ దండు రామసుబ్బయ్య,కిరణ్, నరేష్, మురళి, శేషు,లాయర్ రమేష్, రెడ్డిపల్లి ఓబయ్య లాయర్ ఓబులేసు, కొమ్ము సుబ్బారాయుడు.అరదేశి రఘు,విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటేశమ్, కోగిల దేవరాజ్,బీజేపీ నాయకులు సీతారామయ్య తదితరులు ఫాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ.జయంతి వేడుకల్లో నూతన విగ్రహ ఆవిష్కరణ

**- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్రెడ్డి**





**ఆదోని/రూరల్,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పెద్ద తుంబళం గ్రామం ఆర్టిసి బస్టాండ్ సమీపాన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ముఖ్య అధ్యక్షత వహిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిలాపాన్ని ఆవిష్కరించి నూతనగా ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పూలదండ ఏసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం దేశ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయంగా నిలిచిందిని పేర్కొన్నారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్లోని మహుపట్టణంలో జన్మనిచ్చారు. అంబేద్కర్ చిన్ననాటి నుంచి అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. సామాజిక వివక్షను ఎదుర్కొంటూ చదువులో ప్రతిభ కనపరిచి ఉన్నత విద్యను అభ్యసించారుని తెలియజేశారు.1947లో భారత స్వాతంత్ర్యం తరువాత దేశ రాజ్యాంగ రూపకల్పన బాధ్యతను చేపట్టి సమానత్వం, స్వేచ్ఛ నాయం అనే విలువలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రూపొందించిన నాయకుడిని పేర్కొన్నారు.అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, సామాజిక సంస్కర్తగా కూడా గొప్ప పేరు సంపాదించారుని. విద్యా సమాన హక్కు దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది 1990లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పుష్కరాన్ని ప్రధానం చేసింది చెప్పుకొచ్చారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆయన విగ్రహాలు సమానత్వానికి ప్రతికూలంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి దళితులను గౌరవించే నాయకుడని విజయవాడలో అంబేద్కర్ అతిపెద్ద విగ్రహాన్ని నెలకొల్పిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, కూటమి నాయకుల రాజ్యాంగమే నడుస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకుడు చంద్రకాంత్ రెడ్డి, వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు కాంట్రాక్ట్ బసవరాజు, మాజీ సర్పంచ్ డిసూర్పరాజు, మాజీ సర్పంచ్ కరేపాకు తిక్కయ్య,వన్నూర్ వలి, హారుణ భాష, తిమ్మయ్య, నరసయ్య, హనుమంత రెడ్డి, తిక్కయ్య,కిషోర్,నరసప్ప స్థానిక ప్రజలు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు,యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కన్నుల పండుగ జరుపుకున్నారు.


## సామాజిక స్వాతంత్రం లేకుండా రాజకీయ స్వాతంత్ర్యం పనికి రాదు. డాక్టర్ బి అర్ అంబేద్కర్

**- ఘనంగా డాక్టర్ బి అర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించిన ప్రజా సంఘాల నాయకులు**



**కోయిలకుంట్ల,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులుగా విచ్చేసిన బనగానపల్లె నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రేడ్డి మల్లి ఖార్జున రెడ్డి, పారిశ్రామిక వేత్త శ్రీ సూర్య నారాయణ రెడ్డి, డాక్టర్ పేరా శ్రీధర్ రెడ్డి, అంబేద్కర్ జయంతి వేడుకలు లో ఫాల్గొని అంబేద్కర్ విగ్రహానికి గజమాలలు వేసి ఆయన కు నివాళులు అర్పించి, వారు మాట్లాడుతూ ప్రపంచం మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, మన భారత దేశం లో పుట్టడం మన గర్వకారణం అని, అంతేకాకుండా విద్య ను ప్రోత్సహించిన ఏకైక నాయకుడు గొప్ప నేత అంబేద్కర్ అని తమ సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు ఎం సుధాకర్ ,బందెల ఓబులేసు, వడ్డే సుబ్బారాయుడు,అప్పపోగు వెంకట సుబ్బయ్య, బిజిగల్లా లింగన్నలు మాట్లాడుతూ సమాజం లో నేటికీ అంటరానితనం నీడలా వెంటడుతోందని, వారు అన్నారు. ముఖ్యంగా విద్య వైద్య రంగాల్లో దళితులు వెనుకపడ్డారని, అందులోభాగంగానే వివక్ష కు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పేవి ఒకటి చేసేవి ఒకటి అని వారు అన్నారు. ముఖ్యంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దళితులు మతం మారితే రిజర్వేషన్ ఫలాలు కు అనర్హులు అని తీర్పు ఇవ్వడం చాలా బాధాకరం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాల వారు గుడి లోకి రానివ్వవలేదు,ఇంకో వైపు చర్చి లోకి వెళ్ళకూడదు అనే నియమాలు మా దళిత లకు ఎందుకు అని వారు ప్రశ్నించ్చారు.కాబట్టి సుప్రీం కోర్టు మరోసారి ఈ యొక్క తీర్పు ను వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. అంతేకాకుండా ఇప్పుడిప్పుడే దళితులు వెనుకబడిన వర్గాల వారు అన్ని రంగాల్లో ముందుండే సమయంలో ఇలాంటి తీర్పులు అప్రజాస్వామికం అని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి ఏ సందర్భం లోనైనా అందరు ఒకే తాటిపైన ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ కమిటీ సభ్యులు కోగిల విశ్వనాధం కొగిల రంగమ్మ, రాములమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ దండు రామసుబ్బయ్య,కిరణ్, నరేష్, మురళి, శేషు,లాయర్ రమేష్, రెడ్డిపల్లి ఓబయ్య లాయర్ ఓబులేసు, కొమ్ము సుబ్బారాయుడు.అరదేశి రఘు,విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటేశమ్, కోగిల దేవరాజ్,బీజేపీ నాయకులు సీతారామయ్య తదితరులు ఫాల్గొన్నారు.

# 'ప్రమాద సొరంగం' వెలుపల ఆలయ నిర్మాణం



ఉత్తరాఖండ్లోని ఉత్తరకాశీలో సిల్క్యారా టన్నెల్ వెలుపల బాబా బౌఖ్నాగ్ దేవత ఆలయ నిర్మాణాన్ని నవయుగ కంపెనీ ప్రారంభించింది. నాడు సిల్క్యారా సొరంగంలో కార్మికులు చిక్కుకున్న నేపథ్యంలో రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొన్న బృందం బౌఖ్నాగ్ దేవతను వేడుకున్నారట.గత ఏడాది నవంబర్లో సిల్క్యారా టన్నెల్లో కొండచరియలు విరిగిపడటంతో 42 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు. వీరిని రక్షించడానికి సుమారు మూడు వారాల పాటు రెస్క్యూ ఆపరేషన్ జరిగింది. జిల్లా యంత్రాంగంతోపాటు పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, విదేశీ సంస్థల నిపుణులు ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు.దీని తరువాత కార్మికులందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. మీడియాకు అందిన సమాచారం ప్రకారం నాడు బౌఖ్నాగ్ దేవత పూజారి సొరంగం వెలుపల ఆలయాన్ని నిర్మించాలని రెస్క్యూ టీమ్ని కోరాడు. ఈ నేపథ్యంలో తాజాగా నవయుగ కంపెనీ బౌఖ్నాగ్ దేవత ఆలయ నిర్మాణాన్ని చేపట్టింది. ఈ విషయాన్ని కంపెనీ పీఆర్వో జీఎల్ నాథ్ తెలిపారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణానికి సంబంధించి పునాదితోపాటు పిల్లర్ పనులు జరుగుతున్నాయి. ఆలయ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంస్థ నిర్ణయించింది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar,Tadipatri -515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,AnantapurDistrict,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com